www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగర నిజం

# జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 350 | Rangareddy | Editor : Yela Purushotham | 9 Monday,March,2026 | Pages : 4+ | Price : 3/-

## మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్ నీలిమ హైట్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్, 8 మార్చి (నగర నిజం ప్రతినిధి):అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్‌క్లేవ్ నీలిమ హైట్స్‌లో మహిళలను గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సంగీతం, రాజకీయాలు, ఆశా సేవలు, సామాజిక సేవ, బాలగోకుళం కార్యక్రమాలు, న్యాయ వృత్తి, ఫిట్‌నెస్ కోచింగ్, సోషల్ మీడియా, ఐటీ రంగం తదితర విభిన్న రంగాల్లో ప్రతిభ కనబరిచిన సుమారు 60 మంది మహిళలను శాలువాలతో సత్కరించి “మహిళా ప్రతిభా పురస్కారాలు” అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. తమ ప్రతిభతో సమాజానికి సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను అభినందిస్తూ, వారి సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారత మరియు అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు గోకినేపల్లి రమేష్, జాహ్నవి, సంజీవ్, సుధీర్, అనూష, మౌనికతో పాటు స్థానిక నివాసితులు పాల్గొన్నారు. అలాగే శ్రీమతి యలమంచి నవ్యశ్రీ, శ్రీమతి లావణ్యతో పాటు ట్రస్ట్ సభ్యులు శరత్, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, ప్రణీత్, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మహిళా సాధికారత, ఐక్యత మరియు సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





కుత్బుల్లాపూర్, 8 మార్చి (నగర నిజం ప్రతినిధి):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ పరిధిలోని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జీహెచ్ఎంసీ మున్సిపల్ మహిళా కార్మికులతో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకుడు జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ మహిళా కార్మికుల సేవలను గుర్తించి వారికి అభినందనలు తెలియజేశారు. నగర పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో మహిళా కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కష్టపడి చేసే సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత, గౌరవం మరియు సమాన హక్కులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జాలిగం రాకేష్ తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. మహిళల సంక్షేమం, భద్రత మరియు అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసున్న నగర్ ప్రెసిడెంట్ రామచందర్, పద్మనగర్ ఫేస్--2 మాజీ ప్రెసిడెంట్ భాస్కర్ రాజు, అంబేద్కర్ నగర్ మాజీ ప్రెసిడెంట్ నజీర్, అలాగే నరేందర్, రవి శేఖర్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో జీహెచ్ఎంసీ మహిళా కార్మికులు మరియు స్థానిక ప్రజలు హాజరై మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మహిళల సేవలను గుర్తిస్తూ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## డీజే శబ్ద కాలుష్యంపై చర్యలు తీసుకున్న పోలీసులపై దాడి

- ముగ్గురు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



నగర నిజం న్యూస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జవహర్ నగర్, 8 మార్చి 2026:జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శబ్ద కాలుష్యంపై చర్యలు తీసుకున్న పోలీసు సిబ్బందిపై దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఆలేటి మల్లేశ్ పి.సి. 12982, పెట్రోల్ కార్--1 ఇన్‌చార్జ్‌గా డ్రైవర్ శ్రీను, హెచ్.జి. 421తో కలిసి 7 మార్చి రాత్రి విధులు నిర్వహిస్తున్న సమయంలో 8 మార్చి తెల్లవారుజామున 00:30 గంటల సమయంలో డయల్ 100 ద్వారా సాయి కుమార్ నుంచి సీఎస్ నగర్, ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో శబ్ద కాలుష్యం జరుగుతోందని ఫిర్యాదు వచ్చింది.ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని టీఎస్08యూఏ1565 నంబర్ గల అశోక్ లేలాండ్ వాహనంపై నడుస్తున్న ప్యాడ్ బ్యాండ్ డీజేను నిలిపివేశారు. ఆ సమయంలో డి. సందీప్ అనే వ్యక్తి పోలీసుల విధుల్లో అడ్డుపడి వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా అడ్డుకుని బండిని పంపివేసినట్లు పోలీసులు తెలిపారు. అలాగే పోలీసులను అడ్డుకుని వారి విధులకు ఆటంకం కలిగించాడు.తర్వాత రాత్రి 01:36 గంటల సమయంలో అదే ప్రాంతంలో మళ్లీ శబ్ద కాలుష్యం జరుగుతోందని చాకలి వెంకటేశం నుంచి డయల్ 100 ద్వారా మరో ఫిర్యాదు వచ్చింది. వెంటనే పెట్రోల్ కార్ సిబ్బంది, నైట్ డ్యూటీ ఆఫీసర్ జె. నర్సిరెడ్డి ఎస్.ఐ., బ్లూ కోల్ట్ వాహనం సిబ్బంది పి.సి. 5977, హెచ్.జి. 1728 సంఘటన స్థలానికి చేరుకున్నారు.అక్కడ కొంతమంది వ్యక్తులు పెద్ద శబ్దాలతో గందరగోళం సృష్టిస్తూ కనిపించారు. ఈ సమయంలో డి. సందీప్ తన సహచరులు పవన్, విశాల్‌తో కలిసి తాము స్థానికులమని చెప్పుకుంటూ పోలీసు సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించి విధులకు అడ్డుపడ్డారు. అక్కడ విధుల్లో ఉన్న మల్లేశ్ కానిస్టేబుల్‌ను గల్లా పట్టుకుని తోసివేయడంతో పాటు విధులు నిర్వర్తించకుండా అడ్డుకున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసు సిబ్బంది వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా వారు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై పోలీసులకు ఆటంకం కలిగించడం, రాత్రి సమయంలో అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి ఆరోపణలపై సందీప్, పవన్, విశాల్‌పై బీఎన్ఎస్ సెక్షన్లు 132, 221, 223(ఎ), 292 రీడ్ విత్ 3(5), తెలంగాణ టౌన్ న్యూసెన్స్ యాక్ట్ సెక్షన్ 3(10), సీపీ యాక్ట్ 21/76 కింద కేసు నమోదు చేశారు.తదుపరి నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఎల్లారెడ్డిగూడలో ఉన్న సందీప్, పవన్, విశాల్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. అనంతరం ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు







హైదరాబాద్ , 8 మార్చి (నగర నిజం ప్రతినిధి):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లిలోని హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, విద్య, ఉపాధి, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ అభివృద్ధిలో ముందంజలో నిలవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన బండి రమేష్ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత ముందుకు రావాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు మహిళలను శాలువాలు కప్పి జ్ఞాపికలతో సత్కరించారు.కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకుడు గాలి బాలాజీ, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ పుష్పరెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావుతో పాటు పార్టీకి చెందిన బ్లాక్, డివిజన్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, నాయకురాళ్లు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా సాధికారతను మరింత బలోపేతం చేయాలనే సందేశంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా రైల్వే ఇన్స్పెక్టర్ ఆరెళ్ళ శ్రీనివాస్ కుమారుడి వివాహ వేడుక

- శివరాంపల్లి ప్రజా భవన్ వేదికగా ఒక్కటైన నిఖిల్ - రితిక జంట
- వధూవరులను ఆశీర్వదించిన పలువురు పోలీసు అధికారులు,శ్రీనివాస్ చిన్ననాటి స్నేహితులు





రాజేంద్రనగర్, మార్చి 8(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన రైల్వే ఇన్స్పెక్టర్ ఆరెళ్ళ శ్రీనివాస్ కుమారుడి వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఆదివారం నాడు రాజేంద్రనగర్ పరిధిలోని శివరాంపల్లి ప్రజాభవన్ వేదికగా ఆరెళ్ళ శ్రీనివాస్ – పుష్ప దంపతుల కుమారుడు ఆరెళ్ళ నిఖిల్ వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ మేరకు ప్రజాభవన్ వేదికగా ఆరెళ్ళ నిఖిల్ – రితిక జంట ఒక్కటయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ ప్రాంతానికి చెందిన ఆరెళ్ళ శ్రీనివాస్ ప్రస్తుతం కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరెళ్ళ శ్రీనివాస్ – పుష్ప దంపతుల కుమారుడు నిఖిల్ వివాహం రితికతో నిర్వహించారు. ఈ వివాహ వేడుక కు రైల్వే పోలీసు శాఖకు చెందిన పలువురు అధికారులతో పాటు న్యాయ తదితర శాఖలకు చెందిన అధికారులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా రైల్వే ఇన్స్పెక్టర్ ఆరెళ్ళ శ్రీనివాస్ చిన్ననాటి స్నేహితులు మల్లేష్ (ఎస్.ఓ.టి ఎస్సై), బండారి అనిల్ కుమార్ (హిందీ పండిత్), ఎం.అనిల్ కుమార్, జెల్లపల్లి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి (వాస్తు శిల్పి), ఎం.నాగేశ్వర్, మహమ్మద్ ఆజం ఖాన్, చంద్రశేఖర్ గౌడ్, బూనేటి రమేష్ గౌడ్, చాకలి రమేష్, శ్రీధర్, రాజు తదితరులు ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ మేరకు నూతన వధూవరులు నిఖిల్ – రితిక దంపతులను ఆశీర్వదించిన శ్రీనివాస్ చిన్ననాటి స్నేహితులు.... ఆయనకు అభినందనలు తెలిపారు.




నగరనిజం

9 సోమవారం,మార్చి,2026

# అటవీ భూముల దోపిడి బహిర్గతం అనర్హులకు హక్కు పత్రాలు జారీ

- బండ పరుపు రాళ్లపైనా మరియు సాగు కాబడని తాజా అటవీస్థలం కి కూడా హక్కు పత్రాలు జారీ
- అధికారులతో బేరాలు ఆడి సర్వేలు చేయించుకుని హక్కు పత్రాలు పొందినట్లు ఆరోపణలు
- ఆరోఎఫ్ఆర్ చట్టం,2005 ని కాలరాసిన అక్రమార్కులు.




మెదక్ బ్యూరో :నగర నిజం :మెదక్ జిల్లా, హవేళీ ఘనపూర్ / రామాయంపేటమెదక్ జిల్లా హవేళీ ఘనపూర్ మండలం పరిధిలోని గంగపూర్ తండా, రామాయంపేట పరిధిలోని బాపనయంతండా ప్రాంతాల్లో అటవీ భూముల కేటాయింపులో భారీ అవకతవకలు జరిగాయని గ్రామస్థుల నుంచి తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. అర్హతలేని వ్యక్తులకు కూడా ఆరోఎఫ్ఆర్ (అటవీ హక్కుల) పత్రాలు జారీ చేసినట్లు ఆరోపిస్తున్నారు.బండ పరుపు రాళ్లపై కూడా అటవీ హక్కు పత్రాలు జారీ కావడం వివాదాస్పదంగా మారింది. గంగపూర్ తండాలో సుమారు 6–7 మంది వ్యక్తులు "వడ్లు ఆరబెట్టుకోవడానికి, పశువులకు కొట్టం వేయడానికి" అంటూ అధికారులతో బేరసారాలు జరిపి బండ పరుపు రాయిని అటవీ అధికారులతో సర్వే చేయించుకొని హక్కు పత్రాలు పొందినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.పంచాయతీ కార్యదర్శి ద్వారా వివరాలు నమోదు చేయించి ఈ హక్కు పత్రాలు పొందినట్లు చెబుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా అటవీ కార్యాలయం లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదే గంగాపూర్ తండా,బాపనయ తండా ప్రాంతాల్లో ఎలాంటి సాగుకు గురికాబడని తాజా అటవీ భూములను కూడా సర్వే చేయించి హక్కు పత్రాలు పొందినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. హక్కు పత్రాలపైన శాటిలైట్ ఫోటో లని చూస్తే కూడా ప్రతీ అధికారికి ఈ విషయం తెలుస్తుంది. ఈ అవినీతి సర్వే విషయం లో అటవీ అధికారుల హస్తం ఉందని తెలిసినప్పటికీ క్షేత్ర స్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ ఆరోఎఫ్ఆర్ సర్వేలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు నూతన జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

## "భక్తుల సందోహంలో ఘనంగా శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం"







వలిగొండ మార్చి 8( నగర నిజం) : యాదాద్రి భువనగిరి జిల్లా లోని నవాత్‌పల్లి గ్రామంలో కొండపై వెలసిన శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తుల సందోహంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. శనివారం ఉదయం 9 గంటలకు స్వామివారికి ప్రత్యేక హోమాలు నిర్వహించగా, ఆదివారం ఉదయం అభిషేకాలు ఘనంగా జరిగాయి. అనంతరం ఉదయం 11 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.ఈ పవిత్ర కార్యక్రమాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు భక్తి భావంతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిల్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పచ్చిమల శివరాజ్ గౌడ్, రావి సురేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్, ఆలయ అర్చకులు, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ అరుణ, వార్డు సభ్యులు, ధర్మకర్తలు, పూజారులు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. భక్తుల హర్షధ్వానాల మధ్య శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం విజయవంతంగా నిర్వహించబడింది."భక్తి విశ్వాసాల మధ్య శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఘనంగా జరగడం ప్రాంతానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకొచ్చింది."

## "ముత్యాలమ్మ తల్లి దర్శనం... ఓబీసీ సెల్ నేతలకు ఘన స్వాగతం"



వలిగొండ మార్చి8( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా చిట్యాల మండలం ఎలికట్ట గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లిని వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారిని ఎలికట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు నాగార్జున యాదగిరి, గ్రామ సర్పంచ్ సాగర్ల యాదమ్మ--యాదయ్య దంపతులు, ఉప సర్పంచ్ మండల శ్రీను, మాజీ ఎంపీటీసీ సత్తయ్య సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి,రోడ్డు భద్రతపై వినూత్నంగా అవగాహన కార్యక్రమం




చౌటుప్పల్ 8 మార్చి (నగర నిజం) :సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో కోయదొర వేషధారణలో గంజాయి, మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తుపదార్థాలు మాదకద్రవ్యాలు గంజాయి సేవించడం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని యువత వాటికి దూరంగా ఉండి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకోవడం జరిగింది. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ ఫ్లెక్సీలు మైక్ సెట్ ద్వారా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని కోరుకున్నారు. అలాగే మరుగున పడుతున్న జానపద కళలను కూడా కాపాడడం తన వంతు కర్తవ్యం గా భావించారు.

## మహిళా సాధికారతకై కృషి జరగాల్సిన అవసరం ఉంది



- అడూరి కాంతకుమారి

హైద్రాబాద్ మార్చ్ 8 (నగర నిజం న్యూస్ )ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళల హక్కులు, సాధికారతపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రతి యేటా మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని రాష్ట్ర మంత్రి అడూరి లక్ష్మణ??కుమార్ సతీమణి అడూరి కాంతకుమారి అన్నారు. 1914 నుంచి ప్రతి సంవత్సరం ఇదే రోజు ఈ మహిళల పండుగను ఆచరిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని మహిళలకు కాంతకుమారి శు భాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు సమాజంలో స్త్రీ పురుష వివక్ష తీవ్రంగా ఉండేదని, ఆ అంతరాలను అధిగమించేందుకే ఈ దినాన్ని ఆచరిస్తామన్నారు. ఈ పండుగను మాటలతో గాకుండా ఆచరణలో మహిళా సాధికారతకై కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్న క్రమంలో మహిళా సాధికారత వైపు ప్రభుత్వాలు అడుగులు వేయడం శుభ పరిణామమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సాధికారత కోసం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ పదవులతో పాటు పార్టీ పదవుల్లో సైతం మహిళలకు గుర్తింపునిస్తున్నారని కాంతకుమారి చెప్పారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలను ప్రారంభించిన అడిషనల్ డీసీపీ రామనుజం





ఖమ్మం: (నగర నిజం బ్యూరో )జనవరి 8,ఖమ్మం వర్తక సంఘం భవనంలో సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో 31వ జాతీయస్థాయి కరాటే పోటీలను శ్రీ స్వర్గీయ వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్ధకంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ రామనుజం మరియు త్రీటౌన్ సీఐ జె మోహన్ బాబు పాల్గొని రూబెన్ కట్ చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే శారీరక దృఢత్వం , ఆత్మరక్షణ మరియు మానసిక క్రమశిక్షణను పెంపొందించే ఒక అద్భుతమైన మార్షల్ ఆర్ట్ . ఇది ఏకాగ్రతను పెంచి , ఒత్తిడిని తగ్గించి , ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు . ముఖ్యంగా ఇది శరీర సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది మరియు కష్ట సమయాల్లో స్వీయ రక్షణకు చాలా ఉపయోగపడుతుందన్నారు .ఈ పోటీలు ఆన్లైన్ ఆఫ్ లైన్ ద్వారా సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్థంగా బహుమతులు అందించినట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ జల్లెల శ్రీనివాస్ రావు ( బ్లాక్ బెల్ట్ శిష్ట డాన్ ) తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట ఉమారాణి , డోన్ వన్ సరస్వతి , ఆర్గనైజర్ జెవి రమణ ఇంకా అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా శాలవలతో సత్కరించారు .

## మహిళలకు సమాన హక్కులు, సమాన న్యాయం ప్రతిచోట ఉండాలి







ఖమ్మం,(నగర నిజం బ్యూరో) మార్చి-08..తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీజీవో భవన్ నందు ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, టీజీఈజెఎసి సెక్రటరీ జనరల్, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి పి సుధారాణి టిజిఓ మహిళా కార్యదర్శి అధ్యక్షత వహించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన హక్కులు, న్యాయం, కార్యాచరణ, అందరు మహిళలు, బాలికల కోసం అనే థీమ్‌తో పాటు, అంతర్జాతీయంగా "గివ్ టు గెయిన్" అనే ప్రచారంతో మహిళా సాధికారతకు కొత్త అర్థాన్ని ఇవ్వాలన్నారు. ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేవలం వేడుకలు జరుపుకోవడమే కాకుండా, మహిళలకు సమాన వేతనం, విద్య మరియు రక్షణ కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని, మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు.స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ,నేటి మహిళా దినోత్సవం కేవలం ఒక రోజు కార్యక్రమం కాకుండా, ప్రతి మహిళా తన హక్కుల కోసం, న్యాయం కోసం నిరంతరం పోరాడే స్ఫూర్తినిచ్చే రోజు మహిళా దినోత్సవం అభిప్రాయపడ్డారు. జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కార్యాలయాలలో కూడా మహిళలకు సమానా హక్కులు కల్పించాలని జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో సగభాగాన్ని కలిగి ఉన్నారని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మహిళా అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహిళా దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సత్య సాయి మహిళ వృద్ధాశ్రయంలో మహిళలకు పండ్ల పంపిణీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏలూరి శ్రీనివాసరావుతో నిర్వహించటం జరిగింది. భోజనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళా అధికారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో మహిళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్. విజయ కుమారి, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ నవీన జ్యోతి, మహిళ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి. అనిత, డాక్టర్ డి. సుజాత, లెక్చరర్ సంఘం అధ్యక్షురాలు ప్రమీల, చంద్రకళ, రాధా, లలిత, అగ్రికల్చర్ ఆఫీసర్స్ అరుణకుమారి, అరుణ జ్యోతి, తార, ట్రెజరీ గెజిటెడ్ అధికారులు మంజుల, శారద, లావణ్య, రమ, నిర్మల, సాజిద, కవిత, వి. రమ, లలిత, విజయలక్ష్మి, షహీన్, నాగమణి, శిరీష, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్, డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. పుల్లయ్య, మున్సిపల్ సంఘ అధ్యక్షులు సుధాకర్, భాస్కర్ మోదుగు వెంకటేశ్వర్లు, మల్లయ్య, కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.


## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన భాగం సరోజిని : మారిశెట్టి విజయదుర్గ





ఖమ్మం: ( నగర నిజం బ్యూరో )మార్చి 8,ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామంలో లోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు ఉదయం మహిళా సమాఖ్య నాయకులు భాగం సరోజిని, మారిశెట్టి విజయదుర్గ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి సాధించాలని అన్నారు. మహిళలు అందరూ కలిసి కట్టుగా ఉంటే సాధించలేనిది ఏమీ లేదు అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు బాగం నరసింహారావు, సిపిఎం నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు బడుగు మాధవరావు, మహిళా నాయకులు బడుగు రాజేశ్వరి, గుడిమెట్ల నాగమణి, ఎచ్చెర్ల శారధ, భూక్యా భారతి, గుగులోతు రోజా, ముత్తవరపు రమాదేవి,ఊడేబోయిన వెంకటరమణ, ఊటుకూరి విజయ, కట్టేకోల ఉషా, మందాటి సింధు, మద్దినేని రజిని, అంబటి సుప్రియ, జాస్మీ, తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కూకట్పల్లి మార్చి 08,(నగర నిజం ప్రతినిధి) :టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం రోజు హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి మహిళ ఎవరికి దేనికోసం భయపడాల్సిన అవసరం లేదని అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు.బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకంలో మహిళలకే పెద్ద పీట వేస్తుంది అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారన్నారు. ప్రతి మహిళ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆలోచింపాయి. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను శాలువాలతో మెమెంటోలతో సత్కరించారు.కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం,సీనియర్ నాయకుడు గాలి బాలాజీ ,మేడ్చల్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు లక్ష్మి, ఏఎంసి చైర్మన్ పుష్పరెడ్డి మరియు పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు నాయకురాలు బ్లాక్ డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ పట్టుదల ఉంటే మహిళలు ఏ రంగాలలోనైనా విజయం సాధిస్తారు.

**• ఎస్.ఐ షాహీన**




ఖమ్మం: (నగర నిజం బ్యూరో )జనవరి 8,ఖమ్మం నగరంలోని సమర్థనం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.ఐ షాహీన పాల్గొని ప్రసంగించారు . మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని భవిష్యత్తులో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీలతో పోటీ పడాలని టెక్నికల్ స్కిల్స్ తో పాటు క్రమశిక్షణ ఆత్మస్థైర్యం కలిగి ఉండాలి అన్నారు . మహిళలు అభివృద్ధి చెందినపుడే కుటుంబం సమాజం బాగుంటుందని చెడు మార్గంలో ప్రయాణిస్తే సమాజంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుందన్నారు . ఎన్ని కష్టాలు ఎదురైనా విద్యను నిర్లక్ష్యం చేయవద్దని భవిష్యత్తులో విద్య ఒక్కటే మహిళలకు జీవనాధారం అవుతుందన్నారు . ఈ సందర్భంగా ఉచిత శిక్షణ కేంద్రం నిర్వాహకులను అభినందించారు . అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు . ఈ కార్యక్రమంలో శిక్షణా కేంద్రం నిర్వాహకులు సీనియర్ అధ్యాపకులు కోడిరెక్క ఉమా శంకర్ , గోగుల చంద్రశేఖర్ , ట్రైనర్స్ అవులూరి సౌమ్య , కల్లేపు అఖిల , మెహరిన్ తదితరులు పాల్గొన్నారు .

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగలను దూరం చేయవద్దు

**• పిడమర్తి రవి ,వక్కలగడ్డ చంద్రశేఖర్**




ఖమ్మం జిల్లా మార్చి 8 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలను కాంగ్రెస్ పార్టీలో కొంతమంది కుట్ర చేసి అణిచివేస్తున్నారని రావలసిన అవకాశాలను రానీయకుండా పార్టీలో మేనేజ్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడమర్తి రవి ఆరోపించారు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ ...రాష్ట్రంలో పెద్ద కులాన్ని పక్కకు పెట్టడం వల్ల కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో నష్టం జరుగుతుందని వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆలోచించి మాదిగల కు న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉద్యోగుల సభలో మాదిగల కోసం మాట్లాడిన తీరును మాదిగల పెట్టిన డిమాండ్లు అంగీకరించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ సభలో పెట్టిన డిమాండ్లను పరిష్కారం త్వరగా చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాం. రానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నియామకాల్లో మాదిగలకు అవకాశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం వక్కలగడ్డ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాలలోను మాల ఉప కులాలకు చెందిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారని మాదిగల కి ఎటువంటి అవకాశం దక్కలేదని అదేవిధంగా ఈ మధ్య జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీలో కూడా మాలలకే అవకాశం దక్కిందని మాదిగలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. యదలాపురంలో 30 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడిన మాదిగలు ఉండగా వారికి కూడా అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని తమ సొంత ప్రయోజనాల కోసం పార్టీని ఫణంగా పెట్టవద్దని కాంగ్రెస్ పార్టీ కి మాదిగలను దూరం చేయవద్దని కనీసం ఇప్పటికైనా రాబోయే నామినేటెడ్ పదవులను మరియు పార్టీ పదవులలోనూ జిల్లాలోనూ మరియు రాష్ట్రస్థాయిలోనూ జనాభా దామాషా ప్రకారం మూడింట రెండు వంతులు మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మరియు మంత్రులు మాదిగ సామాజిక వర్గానికి పదవులు ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రికి మరియు పిసిసి అధ్యక్షులకు సిఫార్సు చేయవలసిందిగా వినం రంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి భరత్ చంద్ర జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తోళ్ల రాకేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కష్టాల క్రాంతి కుమార్ మరియు ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు






**• అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు**

వనపర్తి జిల్లా, 8, మార్చి (నగర నిజం) :పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అస్కానిక్ కురుమూర్తి, ఉప సర్పంచ్ తారక ఆధ్వర్యంలో జనని హాస్పిటల్ విభాగం సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో గ్రామ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్యులు ఎన్ జయచంద్రారెడ్డి, ప్రియాంక రెడ్డి గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, సాధారణ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలపై వివరంగా పరిశీలించి అవసరమైన మందులు అందించారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. చిన్న పిల్లలకు కూడా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సర్పంచ్ అస్కానిక్ కురుమూర్తి, ఉప సర్పంచ్ తారక మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఇలాంటి శిబిరాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ సిబ్బంది సంపత్, మాధవి, సాయి రాఘవేంద్ర, నందిని, ప్రవళికతో పాటు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. గ్రామ ప్రజలు ఇలాంటి శిబిరాలు నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్







కొల్లాపూర్ మార్చి 8 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)పానుగల్ మండలంలోని కొత్తపేట గ్రామ సర్పంచ్ రాద కిరణ్ సాగర్ ఆహ్వానం మేరకు వారి కూతురు మానస సంతోష్ సాగర్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన జూపల్లి అరుణ్. అదేవిధంగా మల్లాయిపల్లి గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి వారి అన్న వెంక రెడ్డి మంజుల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. దావూద్ ఖాన్ పల్లి గ్రామంలో ఉప సర్పంచ్ స్వప్న తిరుపతి నాయక్ ఆహ్వానం మేరకు సాయిలు మనవరాలు జన్మదిన వేడుకకు హాజరయ్యారు. తెల్లారాల పల్లి తండా రాజు నాయక్ ఆహ్వాన మేరకు వారి చెల్లి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా టెంపుల్ సభ్యులు జూపల్లి అరుణ్ కి జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి. మాజీ జెడ్పీటిసి కేతేపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు కు శాలువతో సన్మానం చేశారు. వివిధ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. వీరితోపాటు కౌన్సిలర్ వెంకటేష్ నాయక్. క్లాస్ వన్ కాంటాక్ట్ తిరుపతయ్య సాగర్. వివిధ గ్రామాల సర్పంచులు, హేమాద్రి నాయుడు, నగేష్ నాయక్, స్వప్న, తిరుపతి నాయక్ ఉప సర్పంచ్లు నాయకులు చిన్న బాలరాజు, గోపాలకృష్ణ, ఉస్మాన్, దర్గయ్య, ఖాజా, ఈనాడు విలేఖరి నయీమ్ ఖాన్, మధు యాదవ్, జె ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జూపల్లి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధర తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన



చౌటుప్పల్ 8 మార్చి (నగర నిజం) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ పెంచిన గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని, సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్మున్సిపాలిటీలోని బస్టాండ్ ఎదురుగా వంట గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్ ధరను 60 రూపాయలు కమర్షియల్ సిలిండర్ ధరను 115 రూపాయలు పెంచడం పేద మధ్య, తరగతి కుటుంబాలకు అదనపు భారమవుతుందని అన్నారు, ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ఒకవైపు అమెరికా సామ్రాజ్యవాద పొకడ వల్ల మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంటే పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి ఇప్పుడు గ్యాస్ ధర పెంచడం ప్రజల కు అదనపు భారమని అన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిత్యవసర వస్తువుల ధరలను అదుపుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఎండి ఖయ్యూం, కందగట్ల ఆనంద్, తూర్పునూరి మల్లేశం, బోయ యాదయ్య, కల్వకుంట్ల శివ, దాసరి ప్రకాష్, బా వండ్లపల్లి స్వామి ,బత్తుల నవీన్, యాదయ్య, రాజు, ఎండి హర్ష బేగం పాల్గొనడం జరిగింది.

# శారదా నగర్‌లో మహిళా భవన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి





ఎల్.బి.నగర్, మార్చి 8 (నగర నిజం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కాలనీలో నిర్మించిన మహిళా భవన్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, హయత్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళల సంక్షేమం మరియు సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, బేటీ బచావో బేటీ పడావో, ప్రధాన మంత్రి ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడుతున్నారని చెప్పారు. అదేవిధంగా దేశంలోని లోక్‌సభ మరియు రాష్ట్ర చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సాధికారతతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శారదా నగర్ మహిళా భవన్ మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు వివిధ సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రదీప్, మహిళా సంఘం అధ్యక్షురాలు రామదేవి, సభ్యులు వర్షిణి, ఇందిరా, పుష్పాంజలి, లక్ష్మి, చంద్రిక దీప్తి, అనిత, శ్రీదేవి, కళ్యాణి, నసీమ, అరుణ, జ్యోతి, సావిత్రి, గౌరీ తదితరులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన పానగల్ విద్యార్థులు




కొల్లాపూర్ మార్చి 8 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ఏకలవ్య అన్యువల్ అవార్డులో పానగల్ కెఎం గ్లోబల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు. 6వ తరగతి విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి అవార్డును వి.జ్యోత్స్న, 5 వ వంశీ కృష్ణ లు, 4వ తరగతివిభాగంలో రాష్ట్ర ఫస్ట్ అవార్డును షిరిన్లు మాజీ ఐపీఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ చేతుల మీదగా అవార్డులు అందుకున్నారు. అవార్డు అందుకున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వహీద్,తల్లిదండ్రులు పలువురు అభినందించారు.

# రాఘవేంద్ర కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి







ఎల్.బి.నగర్, మార్చి 8 (నగర నిజం): ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో కాలనీవాసులు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన మహిళలకు కళ్లెం నవజీవన్ రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ప్రధాన ఆధారస్తంభమని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన, బేటీ బచావో బేటీ పడావో, ముద్ర యోజన వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాలు సహా అన్ని రంగాల్లో ముందుకు రావాలని, సమాజం వారికి మరింత ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ కోహెడ రజిత శ్రీనివాస్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు సంఘీ అశోక్, కాలనీ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, సభ్యులు నర్సయ్య, హరినాథ్ బాబు, కాలనీ అధ్యక్షులు కోట రవీందర్, సభ్యులు చిన్న, జనార్దన్, శ్రీధర్, మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఉష, సభ్యులు హేమలత, కీర్తి, దనలక్ష్మి, పద్మ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బి.సి బిట్టు -చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ల సాధనకైమర్చి 30-31 చలో ఢిల్లీ



హైద్రాబాద్ మార్చ్ 7 (నగర నిజం న్యూస్)పార్లమెంట్ లో బి.సి బిట్టు -చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ల సాధనకై మర్చి 30-31 చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు.రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో మెఫియా సమావేశం లో సంఘ నేతలు గుజ్జ సత్యం,సి.రాజేందర్,ఆనంతయ్య,పగిల్ల సతీష్,నిఖిల్ పటేల్.శివ,బాలయ్య లతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక ఒకప్పా మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు వద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. మేధావులు మరియు ఈ సెమినార్ లో కేంద్రమంత్రులు, అన్ని వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

# పటాన్‌చెరు నియోజకవర్గంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం



నగర నిజం మార్చి 08 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆదివారం తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం విద్యుత్‌నగర్ మసీదు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులు మైనారిటీ సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు, విద్యుత్‌నగర్ కాలనీ డైరెక్టర్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

- నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విజయవంతం చేయాలని విజ్ఞప్తి



నగర నిజం మార్చి 08 సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం గంగా జమున తేహజీబ్ సంస్కృతికి ప్రతీక పటాన్చెరు నియోజకవర్గమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్ మసీదు ఆవరణలో తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ఈనెల13వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తెల్లాపూర్ పరిధిలోని మే ఫెయిర్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఆదర్శ్ రెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు, మైనార్టీ మత పెద్దలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భానూరు మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



నగర నిజం మార్చి 08 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండల పరిధిలోని భానూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జేపీ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నగర నిజం మార్చి 08 సంగారెడ్డి జిల్లా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరు పట్టణం జేపీ కాలనీ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని నందన్ రతన్ ప్రైడ్ కాలనీలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ తల్లి మాద్రి తులసి లక్ష్మి, సతీమణి మాద్రి మానస (తన్వీశ్రీ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు కాలనీలోని మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్న మహిళలను అభినందిస్తూ ప్రతి ఒక్కరికి స్మారక చిహ్నాలు అందజేశారు.ఈ సందర్భంగా మాద్రి మానస (తన్వీశ్రీ) మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి విద్య, ఉపాధి, సామాజిక సేవా రంగాల్లో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి మహిళ తనలోని ప్రతిభను గుర్తించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళలు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తాము



- ఎం ఈ ఓ శ్రీపతి రాఘవులు

రాయికల్ మార్చి 08 (నగర నిజం) ఈనెల 14వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్షల కోసం రాయికల్ మండలంలో 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు రాయికల్ ఎంఈఓ శ్రీపతి రాఘవులు తెలిపారు. జెడ్పిహెచ్ఎస్ అల్లిపూర్ (157), జడ్పీహెచ్ఎస్ భూపతి పూర్ (118), జెడ్ పి హెచ్ ఎస్ రాయికల్ గర్ల్స్(250), జెడ్పిహెచ్ఎస్ రాయికల్ బాయ్స్ (251), మొత్తం 776 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ.... పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని చెప్పారు. తాగునీరు విద్యుత్, వంటి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకొని నిబంధనలు పాటించాలని ఎంఈఓ సూచించారు.

# జగిత్యాల ఆర్టీసీ డిపోలో ఘనంగా మహిళా దినోత్సవం



జగిత్యాల్ మార్చి 08(నగర నిజం) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జగిత్యాల ఆర్టిసి డిపోలో ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మున్సిపల్ కమిషనర్ హెచ్ ఎం స్పందన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను సన్మానించి వారి సేవలను అభినందించారు. సుమారు 50 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూలక్ష్మి నగర్ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు







హయత్‌నగర్, మార్చి 8 (నగర నిజం): హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని భూలక్ష్మి నగర్ కాలనీలో "బీఆర్ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శివగౌని అంజలి గౌడ్" ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో "బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న గౌడ్" పాల్గొన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల నుండి మహిళలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాలు సహా అన్ని రంగాల్లో ముందుకు రావాలని, మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఒకరికి ఒకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, పార్టీ నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# తూప్రాన్ సీనియర్ జర్నలిస్ట్ శివశంకర్ గౌడ్ కుమారుడు వంశీకృష్ణ గౌడ్ వివాహం

- రాజేంద్రనగర్‌లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుభవివాహ వేడుకలు.



మెదక్.. తూప్రాన్ జ్యోతి రిపోర్టర్ శివ శంకర్ గౌడ్ కుమారుడు హర్షవర్ధన్ వివాహ వేడుకలు రాజేంద్రనగర్‌లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ, కేశవ్ అసోసియేషన్ అధ్యక్షులు జర్నలిస్టు శివ గౌడ్, చెట్ల గౌరవం సర్పంచ్ శ్రీహరి గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ జనగాం గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సాయిబాబా గౌడ్, మంజు బేకరీ అధినేత లక్ష్మణ్ గౌడ్, టీవీ5 భాస్కర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, వెంకటేష్, ఆశాజ్యోతి డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వివాహ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించగా, హాజరైన అతిథులకు వధూవరుల కుటుంబ సభ్యులు ఆతిథ్యం ఇచ్చారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నవల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో రాళ్ల కుప్పలు వేసి కబ్జా చేస్తున్న వైనం

- అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరుతున్న నవల్గా గ్రామస్తులు





నగర నిజం తాండూర్ (నవల్గా ):వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవల్గా గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు రాళ్ల కుప్పలు వేసి వారి ఇష్టానుసారంగా కబ్జా చేస్తున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు, పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో పలువురు ఇష్టానుసారంగా రాళ్ల కుప్పలు వేసుకుని తమదే ఈ స్థలం అంటూ.. ప్రకటించుకుంటున్నారు. ఇలా సుమారు పది మందికి పైగా ఎవరికి వారే ప్రభుత్వ భూమిలో రాళ్ల కుప్పలు వేసి కబ్జా చేస్తున్నారు.మరోవైపు.. ప్రభుత్వ భూమిలో రాళ్ల కుప్పలు వేసి కబ్జా చేయడం పట్ల నవల్గా గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.అదేవిదంగా.. గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండానే దొడ్డ స్థలమును కూడా ఇండ్ల నిర్మాణంగా చేసుకుంటున్నారని మరికొంత మంది పేర్కొంటున్నారు.ప్రభుత్వ భూమిలో రాళ్లు వేసి కబ్జాకు పాల్పడిన వారిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని నవల్గ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- తునికిలో కార్యక్రమ స్థలాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్
- కృషి విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవానికి పోలీసులు ప్రత్యేక భద్రత
- బండి సంజయ్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన అదనపు ఎస్పీ
- సందర్శకుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.



మెదక్ బ్యూరో: నగర నిజం: మెదక్ జిల్లా తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వాల్యూ అడిషన్ ఢ ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమ స్థలాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సందర్శకుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు అదనపు ఎస్పీ మహేందర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వారితోపాటు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా నంగనూరి బిక్షపతి, శోభారాణి గోల్డెన్ జూబ్లీ వేడుకలు, శ్రీహాన్ ధోతి సెర్మని వేడుకలు



వనస్థలిపురం/నగర నిజం: వనస్థలిపురంలోని శ్రీ వెంకటేశ్వర కన్వెన్షన్ హాల్లో నంగనూరి బిక్షపతి, శోభారాణి గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. అట్లాగే వారి మనువడు నంగనూరి సాయి శ్రీహాన్ ధోతి సెర్మని ఎంతో కన్నుల పండుగగా జరిగాయి. ఇందులో భాగంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని వారికి సన్మానాలతో, బహుమతులతో గోల్డెన్ జూబ్లీ వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అట్లాగే ధోతి సెర్మనిలో భాగంగా నంగనూరి సాయి శ్రీహాన్ ను గుర్రంపై ఊరేగిస్తూ డప్పు వాయిద్యాలతో నృత్యాలతో బాణా సంచాలతో ఎంతో ఆడంబరంగా చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి శోభారాణి ప్రథమ పుత్రుడు సంతోష్ కుమార్, స్వప్న, పిల్లలు శివాని, రుత్విక్, రెండవ కుమారుడు రాజశేఖర్ భార్గవి, వారి కుమారుడు సాయి శ్రీహాన్, పుత్రిక మాశెట్టి లక్ష్మి, అల్లుడు మా శెట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో హైదరాబాద్, శంకరపల్లి లోని పూర్ణ క్యాటరర్స్ ఆధ్వర్యంలో స్నాక్స్, టిఫిన్స్, డిన్నర్ ఏర్పటు చేయడం జరిగింది. దాదాపుగా 45 రకాల వంటకాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# ఎల్బీనగర్ లోని సిల్వర్ ప్లేట్ మల్టీకుసైన్ రెస్టారెంట్‌లో రుచికరమైన హలీం






ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ చౌరస్తా నుండి సాగర్ రింగ్ రోడ్డు వెళ్లే దారిలో లెఫ్ట్ సైడ్ బ్రిడ్జ్ ఆపోజిట్ లో నిర్వాహకులు కైసర్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన సిల్వర్ ప్లేట్ మల్టీకుసైన్ రెస్టారెంట్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా స్వచ్ఛమైన రుచికరమైన చికెన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మొదటిగా అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మా వద్ద ఎంతో హైజనిక్ గా స్వచ్ఛమైన ప్యూర్ నెయ్యితో తయారు చేయబడిన రుచికరమైన చికెన్ హలీం అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. నాగోల్ సాయి నగర్ లోని మా ప్రధాన బ్రాంచ్ రుచుల మాదిరిగా ఇక్కడ వంటకాలు లభిస్తాయని అన్నారు. హలీం తో పాటు అన్ని రకాలైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్, కబాబ్స్, చైనీస్, ఇరానీ చాయ్, బేకరీ ఐటమ్స్, స్నాక్స్, కూల్ డ్రింక్స్ ఎంతో రుచికరంగా క్వాలిటీ గా లభిస్తాయని అన్నారు. పార్సల్ తీసుకువెళ్లొచ్చు లేదా ఇక్కడే తినాలని అనుకుంటే డైన్ ఇన్ సదుపాయం ఉందని అన్నారు. అలాగే ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా తమ దగ్గర కుటుంబ సపరివారంగా వచ్చి ప్రశాంతంగా ప్రైవసీగా తినే విధంగా ఏసీ ఫామిలీ సెక్షన్ ఉందని అన్నారు. జొమాటో లో కూడా మా ఫుడ్ ఆర్డర్ చేసుకోవచ్చని తెలిపారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9963771973, 6301450554 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడంలో కృషి

- విజ్ఞాన కేంద్రం ప్రథమ స్థానంలో ఉందని భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ కుమార్ అన్నారు.




మెదక్ బ్యూరో: నగర నిజం: కౌడిపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రం-మెదక్ (తునికి) నందు ఆహార ప్రాసెసింగ్ ల్యాబ్,రైతు వసతి గృహం, ప్రారంభోత్సవ కార్యక్రమంలోమెదక్ ఎంపీ రఘునందన్ రావు,భారత వ్యవసాయ పరిశోధన్ మండలి డైరెక్టర్ జనరల్,ణూ=జు కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ , అఖిల భారతీయ కార్యకారని సదస్య భాగయ్య, ఇతర ప్రముఖులు ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసిభారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ పాల్గొన్నారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జీవ నియంత్రణ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ను శిలాఫలకం ఆవిష్కరించి, ప్రారంభించారు ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ లో పరికరాల పనితీరు ల్యాబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు తదుపరి కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న వివిధ పంటలను, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ఎగ్జిబిషన్లను పరిశీలించారు. అనంతరం మొక్క నాటారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి,బండి సంజయ్ కుమార్ మాట్లాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.సేంద్రీయ వ్యవసాయ రంగంలో రైతులను తయారు చేయడం ఏకలవ్య ఫౌండేషన్ ముందు చూపుతో వ్యవహరిస్తుందని అన్నారు.కేవీకె లో రైతులకువసతిగృహం కట్టడం మంచి ఆలోచన అని.. ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం అద్భుతం అని పేర్కొన్నారు 200 గ్రామాల ప్రజలు ఏడుగురు సైంటిస్టులు ఇక్కడ పనిచేయడం మామూలు విషయం కాదని వెల్లడించారు.రైతులకు ఏ కష్టమైనా ఏ ఇబ్బందున్న వారి సమస్యల పరిష్కారం కోసం కేవీకే ముందుకు వస్తుందన్నారు.రైతుకు వ్యవసాయానికి అనుబంధం కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని చెప్పారు.మంచి విద్యార్థులను తయారు చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కృషి విజ్ఞాన కేంద్రం కృషి చేస్తుంది అని అన్నారు..తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని ఆలోచనతో ముందు చూపుతో వ్యవహరిస్తుందన్నారు.రైతు కూలీల కొరతను తీర్చడానికిడ్రోన్ ల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటుందన్నారు.రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని చెప్పారు.దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని ఈ సందర్భంగా వెల్లడించారు.రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే మోడీ కళా నెరవేరుతుంది అని అన్నారు.ఈ దేశా సనాతక ధర్మాన్ని కాపాడుకుంటున్నటే మన ఆరోగ్యాన్ని మన వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.దలారి వ్యవస్థ పోవాలనే ఉద్దేశం తో 7,000 కోట్ల రూపాయలతో 10,000 తయారు చేశారని చెప్పారు.రైతే రాజుగా తయారు కావాలి అనే ఉద్దేశంతోనరేంద్ర మోది రైతులను ఒక వేదిక మీద తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటుంది అన్నారు.బడ్జెట్ లో వ్యవసాయనికి దాని అనుబంధ రంగాలకు అదనంగా 5% కేటాయించిందని వెల్లడించారు.కిసాన్ సమ్మాన్ నిది,భూసార పరీక్షలు. కిసాన్ క్రెడిట్ కార్డులు రైతు సంక్షేమం కోసం కేంద్రం ఇస్తోందన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఇస్తుందని కేవలం పావలా వడ్డీ కడితే సరిపోతుందని చెప్పారు.అనేక విషయాల్లో కేంద్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రయత్నం చేస్తుందన్నారు. కెవికె,ఏకలవ్య ఫౌండేషన్ సంస్థలని రైతులకు అందుబాటులో ఉంటూ కొత్త కొత్త ఆలోచన కల్పిస్తున్నాయనిసైంటిస్టులను తీసుకువచ్చి రైతులను శాస్త్రవేత్తలుగా తయారుచేసే ప్రయత్నం చేస్తుందన్నారు సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ లు వచ్చి వ్యవసాయం చేసే విధంగా మన సంస్థలు ప్రయత్నం చేస్తున్నాయిఅని చెప్పారు.

### • మెదక్ ఎంపీ రఘునందన్ రావు

మాట్లాడుతూ అందరికీ మెతుకులు పెట్టిన జిల్లా మెతుకు సీమ. అని అన్నారు కృషి విజ్ఞాన కేంద్రం ఆర్గానిక్ వైపు పరిగెడుతున్నారు ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే సంస్థ కెవి.కె అన్నారు రైతులు ఏ రకమైన పంటలు పండిస్తే భవిష్యత్తు బాగుంటుందో కెవికెల ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. రసాయన అవసరం లేకుండా సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను మళ్లించే ప్రయత్నం చేస్తుందని, రైతన్నలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచినా సంస్థ కేవీకే. అని కొనియాడారు. ప్రకృతిని విధ్వంసం చేసి జీవవైవిధ్యాన్ని దెబ్బతీసి ఇంకేదో సాధిస్తాం అనుకుంటే పొరపాటే. అని అన్నారు.ప్రతి ఒక కుటుంబంలో ఒకరు క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రతి ఒక్క సమావేశంలో ప్లాస్టిక్ నిషేధం చేద్దామని ముక్తకంఠంగా చెబుతున్నామని , ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించడానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు నిత్య జీవితంలో ప్లాస్టిక్ భాగం అవుతుంది ప్లాస్టిక్. దైనందిన జీవితంలో వాడమని . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రోజు మా ఇంట్లోకి ప్లాస్టిక్ రానివ్వమని మహిళలు ప్రమాణం చేయాలన్నారు. ఇంటి మీద ఉన్న దాబాలలో ఇంటి ముందు ఉన్న పెరటి లో మొక్కలు నాటుకోవాలని ఇండ్లపై సోలార్ ప్లేట్లు పెట్టుకొని విద్యుత్తు ఉపయోగించుకోవాలన్నారు.

### • ఇరాన్ యుద్ధం వలన గ్యాస్ సీలిండర్ ధర పెరిగిందని,మన ఇంటి దగ్గర బయో గ్యాస్ ను ఉత్పత్తి చేసుకోవాలన్నారు.

ఎలాంటి యుద్ధాలు వచ్చినా గ్యాస్ కోసం ఆందోళనా చెందాలిసినా అవసరం ఉండదన్నారు. ఎలక్ట్రిక్ సిఎన్ శ్రీజి వాహనాలు వాడటం వల్ల చమూర్ నిల్వలు లేవని భయపడాల్సిన అవసరం ఉండదని చెప్పారు.ప్రతి రైతు తానే తనకు అవసరమైన పెరటిలో పశువుల పెంపకంతో పాటు కూరగాయల సాగు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరు సేంద్రవైపు అడుగులేస్తూ దేశాన్ని సేంద్రియ వైపు నడిపించాలి. సేంద్రియ వ్యవసాయం వైపు నడిపిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ మంగీలాల్ జాట్ సెక్రెటరీ డి ఏ ఆర్ ఈ మాట్లాడుతూ వికసిత్ భారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు వ్యవసాయ రంగంలో మరింత సాంకేతికత గ్రామాలకు అందాలని చెప్పారు. వికసిత్ భారత్ వెలిగిపోతుందన్నారు.అఖిల భారతీయ కార్యకరణి సదస్య( తీంం) భాగయ్య.. మాట్లాడుతూ రాజకీయాలు పక్కన పెట్టి మన గ్రామాలు అభివృద్ధి చేయాలన్నారు.అందరం కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలని చెప్పారు..ఈ ల్యాబ్ కోసం కంపిని సహాయం చేసిందని వెల్లడించారు. రైతులు రెండో పంట వరి వేయకూడదు వరి వేస్తే కష్ట పడలిసిన అవసరం లేదని రైతులు ఆలోచన భిన్నంగా ఉందన్నారు.రెండో పంట నుండి రైతులు మారాలని నేటి దైనందిక జీవితంలో పసుపు, కారం తో పాటు ప్రతిది కల్తీ .. ఉందన్నారు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపితే మన ఆరోగ్యాలు ఎంతో బాగుపడతాయన్నారు.ఉగాది నుండి భూమి సుపోషణ అనే కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో దేవాలయం వద్ద చేయాలన్నారు.ఆవు పెడతో ఆవు మూత్రం తో భూమి ని కాపాడాలని చెప్పారు. పశువుల ఎరువు,ఆవు మూత్రం ద్వారా డబ్బు వస్తుందని అన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కృషి విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని తునికి కేంద్రంగా కృషి విజ్ఞాన కేంద్రం ఉండటం మన అదృష్టం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 16 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉంటే ఒక కృషి విజ్ఞాన కేంద్రం మనం మెదక్ జిల్లాలో ఉందన్నారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం గొప్పతనాన్ని కొని ఆడారు చివరిగా జీవ నియంత్రణ ప్రయోగశాల పుస్తక ఆవిష్కరణ నిర్వహించిన అనంతరం ముఖ్య అతిథులను శాలువాలు మెమొంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,. శ్రీ. దేవ్ కుమార్ కుమార్, డీఏవో, మెదక్. కౌడిపల్లి మండల వ్యవసాయ అధికారి స్వప్న, టాటా కెమికల్స్, ముంబై రాజీవ్ రత్న, ప్రిన్సిపల్ సైంటిస్ట్, హైదరాబాద్. డాక్టర్ భాస్కరన్, సైంటిస్ట్, అటారీ-ఎక్స్ హైదరాబాద్ ప్రిన్సిపల్. డాక్టర్ ఏఆర్ రెడ్డి, డైరెక్టర్లుడాక్టర్ సి. మల్లా రెడ్డి ,రమేష్ గోరంట్ల జీ, డైరెక్టర్,చిట్టి బాలసుబ్రమణ్యం,ఎ.ఓంకార్ యాదవ్, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు , ప్రజా ప్రతినిధులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నగరనిజం

9 సోమవారం,మార్చి,2026

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

- దళిత రత్న అవార్డు గ్రహీత, కాంగ్రెస్ మహిళా నాయకులు దొమ్మాటి నాగమణి శివకుమార్..







నగర నిజం, సికింద్రాబాద్, మార్చి 8 :దళిత రత్న అవార్డు గ్రహీత, తెలంగాణ దండోరా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు, కాంగ్రెస్ మహిళా నాయకులు దొమ్మాటి నాగమణి శివకుమార్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతలు నిలయంగా మారుతుందని జగమెరిగిన సత్యం, మహిళ ఈ సమాజంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఒక స్త్రీ, క్షమించగలదు, ప్రేమించగలదు, ఎదిరించగలదు, ఏదైనా సాధించగలదు, తన గుండె ధైర్యం ముందు ఎవరూ నిలబడలేరు. కనుక మహిళకు సాధికారతను బహుమతిగా ఇవ్వండి. సాధికారత అంటే మహిళ తన స్వరం, స్వతంత్రం, నిర్ణయాధికారాన్ని పొందే ప్రయాణం అని అన్నారు. విద్య,అవగాహన,సమాన అవకాశాలు ఆమెకు బలాన్ని ఇస్తాయన్నారు. మహిళలు ఎదిగితే కుటుంబం, సమాజం, దేశం ముందుకు సాగుతుంది అని అన్నారు. అందుకని మహిళల గౌరవం కాపాడడం మనందరి బాధ్యత అని తెలుపుతూ మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎల్బీనగర్‌లో సత్య అక్వేరియం పెట్స్ ఘన ప్రారంభం





ఎల్బీనగర్, 8, మార్చి (నగర నిజం) : ఎల్బీనగర్ రింగ్ రోడ్‌లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా సత్య అక్వేరియం పెట్స్ దుకాణాన్ని సురేష్ ముదిరాజ్ నేతృత్వంలో ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తమ దుకాణంలో అన్ని రకాల చేపలు, వివిధ రకాల అక్వేరియంలు, పెంపుడు జంతువులు , చేపల కోసం అవసరమైన వస్తువులు, ఫుడ్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా అక్వేరియంలు తయారు చేసి అందిస్తామని చెప్పారు. రెస్టారెంట్‌లు, హోటల్‌లు, కార్యాలయాలు, ఇళ్లలో ఏర్పాటు చేసుకునేందుకు కావాల్సిన అక్వేరియంలను కూడా తయారు చేసి అందిస్తామని వెల్లడించారు.అక్వేరియంల నిర్వహణపై ఎలాంటి సందేహాలు ఉన్నా తమను సంప్రదిస్తే మార్గదర్శనం అందిస్తామని తెలిపారు. **మరిన్ని వివరాల కోసం సురేష్ ముదిరాజ్‌ను 9985890041 నంబర్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.**

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

- అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు







వనపర్తి జిల్లా, 8, మార్చి (నగర నిజం) :పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అస్కానిక్ కురుమూర్తి, ఉప సర్పంచ్ తారక ఆధ్వర్యంలో జనని హాస్పిటల్ విభాగం సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో గ్రామ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్యులు ఎన్ జయచంద్రారెడ్డి, ప్రియాంక రెడ్డి గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, సాధారణ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలపై వివరంగా పరిశీలించి అవసరమైన మందులు అందించారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. చిన్న పిల్లలకు కూడా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సర్పంచ్ అస్కానిక్ కురుమూర్తి, ఉప సర్పంచ్ తారక మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఇలాంటి శిబిరాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ సిబ్బంది సంపత్, మాధవి, సాయి రాఘవేంద్ర, నందిని, ప్రవళికతో పాటు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. గ్రామ ప్రజలు ఇలాంటి శిబిరాలు నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యమిత్రలకు క్యాడర్ మంజూరు నిర్ణయానికి కృతజ్ఞత సభ






హైదరాబాద్, 8, మార్చి (నగర నిజం) : రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ పరిధిలో గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాలకు క్యాడర్ స్ట్రెంత్ మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిన సందర్భంగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో భవిష్యత్తులో ఆరోగ్యమిత్రలందరినీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని యూనియన్ నాయకులు కోరారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా వైద్య రంగంలో సేవలందిస్తున్న ఆరోగ్యమిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ ఆరోగ్యమిత్రలు గత కొన్నేళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా వారందరినీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి జయలక్ష్మి సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై మహిళలు ధైర్యంగా ఎదిరించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాగుతున్న పోరాట ఫలితంగా క్యాడర్ మంజూరు చేయడంపై మంత్రి దామోదర రాజనర్సింహకు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ పి ఉదయ్ కుమార్ ఐఏఎస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం కుమార్, ఉపాధ్యక్షుడు సుమన్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్, రవీందర్, హైదరాబాద్ అధ్యక్షుడు రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రత్నం, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు యూసఫ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, జనరల్ సెక్రెటరీ నగేష్, ఈశ్వరి బాయ్, స్వప్నతో పాటు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు చెందిన ఆరోగ్యశ్రీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి డాక్యా నాయక్ స్మరణ





హైదరాబాద్, 8, మార్చి (నగర నిజం) : ఎన్ టి ఆర్ నగర్ ప్రాంతంలో ప్రజలకు సేవలు అందించిన మాజీ కౌన్సిలర్ డాక్యా నాయక్ మరణం పట్ల స్థానిక బస్తీ వాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు యం గోపినాయక్ మాట్లాడుతూ ఎన్ టి ఆర్ నగర్ లో మొదటిసారిగా కౌన్సిలర్ పదవి ఎస్టీ కేటగిరికి రిజర్వేషన్ రావడంతో డాక్యా నాయక్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు.కౌన్సిలర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్ టి ఆర్ నగర్ బస్తీలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. డ్రైనేజ్ వ్యవస్థ, రహదారుల నిర్మాణం, విద్యుత్ సదుపాయాల మెరుగుదల కోసం కృషి చేశారని వివరించారు. పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు.అలాగే వికలాంగులు, వృద్ధులు, విధవులకు పెన్షన్ లభించేలా ప్రభుత్వ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి అనేక మందికి ప్రయోజనం కలిగేలా చేశారని చెప్పారు. ఎన్ టి ఆర్ నగర్ ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వానికి పలు మార్లు వినతులు సమర్పించినట్లు గుర్తు చేశారు.పేదల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే నాయకుడు డాక్యా నాయక్ దూరం కావడం ఎన్ టి ఆర్ నగర్ బస్తీ ప్రజలకు తీవ్ర విషాదకరమని యం గోపినాయక్ పేర్కొన్నారు. డాక్యా నాయక్ కుటుంబ సభ్యులకు తన తరఫున బస్తీ వాసుల తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఘనంగా ఉడాన్-2026 వార్షికోత్సవ వేడుకలు









ఇంజాపూర్, 7, మార్చి (నగర నిజం) : ఐఐటీ ఆలుమ్ని ప్రేరణతో నడుస్తున్న బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం "ఉడాన్ -- 2026" కార్యక్రమం మార్చి 7న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, నాటికలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ ఖేమ్యా నాయక్, ఐఏఎస్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. విద్యార్థులు చదువులో కష్టపడి పనిచేసి పెద్ద లక్ష్యాలను సాధించాలంటే పెద్ద కలలు కనాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అందుకోవడానికి పట్టుదల, కృషి అవసరమని తెలిపారు.గౌరవ అతిథులుగా బీఎస్ఎంఏటి నిర్వహణ కమిటీ కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, నారాయణ రెడ్డి, మీనేందర్ రావు, ధనరాజ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ పాఠశాల స్వచ్ఛమైన, కాలుష్య రహిత వాతావరణంలో స్థాపించబడిందని, అనుభవం కలిగిన అర్హతలు గల ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇంజాపూర్ పరిసర ప్రాంతాల్లో మంచి పాఠశాలగా గుర్తింపు పొందిందని తెలిపారు.ప్రత్యేక ఆహ్వానితులుగా రవి కుమార్, డాక్టర్ కె కౌండిన్య (శిశు వైద్య నిపుణుడు), టేషిక్ వర్మ (కౌటిల్య స్కూల్స్ డైరెక్టర్) పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఎన్ రాంలాల్, ఎన్ ప్రవాలిక, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ వెంకట్ పాఠశాల లక్ష్యాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించడంపై తమ కట్టుబాటును వివరించారు. ఇంజాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తక్కువ ఫీజులతోనే నాణ్యమైన, ప్రేరణాత్మక విద్య అందిస్తున్నామని తెలిపారు.ఉపాధ్యాయుల కృషిని గౌరవించేందుకు "గురు దేవో భవ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో విద్యార్థులకు స్కూల్ బస్ సౌకర్యం కూడా




అందుబాటులో ఉందని తెలిపారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. "ఉడాన్" కార్యక్రమం ప్రతి విద్యార్థి పెద్ద కలలు కనాలి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే ప్రేరణను అందించింది.




# ఓపెన్ డ్రైనేజీతో దోమల బెడద



మహేశ్వరం మార్చి 08, (నగరనిజం) :గ్రామంలో దోమల బెడద తీవ్రంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో ఓపెన్ డ్రైనేజీ ఉండడంతో చెత్త కాగితాలు మొత్తం డ్రైనేజీలో పడి దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పేరుకుపోయిన చెత్తతో దుర్వాసన మరింత తీవ్రంగా వెదజల్లుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధులలో వారానికి ఒకసారి అయినా ఫాగింగ్ చేయకపోవడంతో దోమల బెడద పెరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి దోమల బెడద నుంచి తప్పించాలని కల్వకోల్ పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

## ప్రతి వీధిని శుభ్రం చేసి మెరుగైన పాలన అందిస్తాను



కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి వీధిని శుభ్రపరిచి దోమల పెడత లేకుండా చేస్తాను, గతంలో నేను గ్రామపంచాయతీ కార్మికురాలిగా పనిచేసిన అనుభవం ఉంది ప్రతి వీధి నాకు తెలుసు ప్రతి వీధిలో డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తాను ప్రతిపక్షాలు ఓర్వలేక తనపై నిందలు వేయాలని చూస్తున్నారు.

NN TV
TELANGANA
నగర నిజం

NN TV
TELANGANA
నగర నిజం